క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్, విద్యుత్ కార్యాలయంలో ఆయుధ పూజ

రాజాపేట : దసరా పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ఆయుధ పూజ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్‌ఐ ఉపేందర్, ఏఎస్‌ఐలు మైసయ్య, ప్రకాష్, విద్యుత్ ఏఈ చంద్రశేఖర్, ఏఎల్‌ఐ బత్తిని కృష్ణ, సిబ్బంది నర్సింహులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

భువనగిరిటౌన్ : స్వాతంత్ర్య సరమయోధుడు జైని మల్లయ్య గుప్తా జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జైని మధుసూదన్ ఆధ్వర్యంలో పట్టణంలోని భాగయాత్ పాఠశాలకు బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు జీడిగాం లక్ష్మయ్య, సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ సోమ బనారస్, రీజియన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, జైని మల్లయ్య, రవీందర్ పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న శశికళా రెడ్డి

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామంలో మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని కిరణ్ రెడ్డి, మొగిలిపాక రమేష్, జక్కుల శంకరయ్య పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలను వ్యతిరేకించాలి

మోత్కూరు : జమిలి ఎన్నికలను వ్యతిరేకించాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదన కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు పసునూరు చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఎస్‌ఐ డి.నాగరాజు ప్రారంభించారు కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ సమస్యలపై నిరంతరం పోరాడుతాం

మోటకొండూర్: మాదిగ సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కొల్లూరి నరేష్ ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకుడు బొట్ల మంగపతి, కొల్లూరి మొగులయ్య, బొట్ల కృష్ణ, వంగపల్లి కిష్టయ్య, కొల్లూరి రాజు, బొట్ల నవీన్, వంగపల్లి శ్రీకాంత్, కొల్లూరి మధు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ లైట్లు అందజేత



చీమలకొండూర్ పంచాయతీకి ఎల్‌ఈడీ లైట్లు అందజేస్తున్న మాజీ సర్పంచ్ కవిత

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం, నాగిరెడ్డిపల్లి, నమాత్‌పల్లి, పెంచికల్ పహడ్, చీమలకొండూర్ గ్రామాలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధుల నుంచి మంజూరైన ఎల్‌ఈడీ లైట్లను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామపంచాయతీలకు అందజేశారు. కార్యక్రమంలో జిలుగు సతీష్ పవన్, ఎల్లంల జంగయ్య, కోట మహేందర్, సుక్క స్వామి, చిన్నం శ్రీనివాస్, బీస కష్టమూర్తి గౌడ్, అంజమ్మ, అరుణమ్మ, శ్రీశైలం, కరుణాకర్, పాండు, నర్సింగ్ రావు, నీల పోశెట్టి గౌడ్, పెద్దస్వామి, సత్యనారాయణ, బబ్బురి సాగర్, సుమన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉద్యోగుల వినతి

నాంపల్లి : మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఎస్‌బీఐ ఎదుట ఉద్యోగుల భవనం కోసం కొనుగోలు చేసిన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం ఉద్యోగులు చందాలు వేసుకుని కొన్న స్థలాన్ని ఇటీవల కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుని స్థలాన్ని కాపాడాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే.. ప్రభుత్వ స్థలాలను తప్పకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, పెరిక నర్సింహ, బిక్కమల్ల రాములు, నాంపల్లి సైదులు, ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

దసరా సందడి

దసరా పండుగ సందర్భంగా పట్టణాల్లో శుక్రవారం పండుగ సందడి నెలకొంది. పట్టణ కేంద్రాల్లోని కిరాణం, వస్త్ర దుకాణాలు, షాపింగ్‌మాల్స్‌తో పాటు పండ్లు, పూల మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. తమ సొంత ఊర్లల్లో పండుగను జరుపుకునేందుకు వివిధ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజానీకం స్వగ్రామాలకు వెళ్తుడడంతో ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిశాయి. బస్సులు సకాలంలో రాక ఇబ్బందులు పడ్డారు.

– భువనగిరిటౌన్ / చౌటుప్పల్



భువనగిరిలో గుమ్మడికాయలు కొనుగోలు చేస్తున్న జనం



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న చౌటుప్పల్ పట్టణంలోని వస్త్ర దుకాణం



చౌటుప్పల్ బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ



చౌటుప్పల్‌లో బస్సు ఎక్కేందుకు క్యూ కట్టిన ప్రయాణికులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్డు , డ్రెయినేజీ పనులను పరిశీలించారు. నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం పటేల్‌గుడెం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి వట్టిపల్లి శ్రీనివాస్, సిద్దిరాజు, ఎం.ఎ.ఎజాజ్, కూళ్ల నర్సింహులు, అంగడి ఆంజనేయులు, కూళ్ల సిద్దులు, రాములు, శేఖర్, శివకుమార్, సిద్దులు, సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానిస్తున్న నాయకులు

రేషన్ డీలర్‌ను నియమించాలి

మోటకొండూర్: మండలంలోని ఆరెగూడెం గ్రామ పంచాయతీకి రేషన్ డీలర్‌ను నియమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో జరిగిన 8వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామ సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా కొల్లూరి రమేష్, సహాయ కార్యదర్శిగా కొల్లూరి నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, కొల్లూరి సుధాకర్, కొల్లూరి సరిత, నగేష్, వరప్రసాద్, శ్రీహరి, నాగరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



భూదాన్‌పోచంపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోత్కూరు : ఆర్థికసాయం అందజేస్తున్న వర్రె హరిప్రసాద్

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి బీసీ సంక్షేమ వసతిగృహంలో చదువుతున్న జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన చిన్నలచ్చి ప్రశాంత్ ఫుడ్‌పాయిజన్‌తో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రకటించిన రూ.4లక్షల ఆర్థికసాయాన్ని శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం, ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, బోదాసు ఈదయ్య, ఉపునూతుల వెంకటేశం, కె. వెంకటయ్య, ఆర్ల శంకర్, దాసరి నర్సింహ, పగడాల అంజయ్య, ఆమనగంటి శివశంకర్, లింగస్వామి, వెంకటేశ్, రెవెల్లి యాదగిరి, పాక జంగయ్య, చిలుకల సంతోష్, పాక రమేశ్, పడాల నర్సింహ, మీసాల కృష్ణ, శేఖర్, బాలస్వామి, సామ చొక్కారెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సీతవానిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు తంతరపల్లి ఈశ్వరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం తరపున సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మక్తాల పోషయ్య, తండ వెంకటేశం, తంతరపల్లి వెంకటేశం, కట్కూరి సత్యనారాయణ, బస్వయ్య, సార బాలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన బల్లెకారి లక్ష్మీనర్సింహయ్య ఇటీవల మృతి చెందాడు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని వీఆర్‌ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి వర్రె హరిప్రసాద్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

గుండాల : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన న్యాలం రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2011–12 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.7500ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.రమేష్, ఎం.శ్యామ్, సి.హెచ్.వెంకటేష్, బి.నరేష్, బి.శ్రీధర్, రమేష్, మత్స్యగిరి, శ్రీకాంత్, సంపత్, శేఖర్, నర్సింహ, ప్రశాంత్, విక్కి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి చెక్కులు మంజూరయ్యాయి. మునుకుంట్ల జయశ్రీకి రూ.49,500లు, కందుకూరి బాలజ్యోతికి రూ.42వేలు ఎర్రోజు బ్రహ్మచారికి రూ.39వేలు, మర్రి పద్మారెడ్డికి రూ.27,500లు, కన్నెమోని జంగమ్మకు రూ.26వేలు, కొయ్యడ నర్సింహకు రూ.24వేలు, మర్రి మంజుల కు రూ.16వేల చొప్పున మంజూరైన చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మునుకుంట్ల నరేశ్‌గౌడ్, మర్రి పాండు రెడ్డి, మద్ది తక్షన్‌రెడ్డి, దోసపాటి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, బాలమైసిరాజు, కొయ్యడ గణేశ్, రెహన్యారెడ్డి, వంగూరి రవి, కొయ్యడ శేఖర్, శ్రీధర్, గోపి, పాండాల మల్లేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పాలనలో ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనాలోచిత నిర్ణయాలతో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు సమీకృత గురుకుల పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ ఆలేరు నియోజకవర్గానికి ఎందుకు కేటాయించలేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించకపోవడం బాధాకరమన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఇప్పటి వరకు ఆలేరు నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలు మల్లపురం రాకుండా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటం రాజు, మిట్ట వెంకటయ్య, ఆవుల సాయి, శ్రీదర్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా చాంద్



షేక్ చాంద్

రామన్నపేట : తెలంగాణ ఉద్యమ ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా రామన్నపేటకు చెందిన షేక్ చాంద్‌ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ శుక్రవారం హైదరాబాద్‌లో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

సోమనాథక్షేత్రంలో చండీయాగం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని మారుతీనగర్ కాలనీలో గల సోమనాథక్షేత్రంలో శుక్రవారం చండీయాగం నిర్వహించారు. కె.బాలుచంద్రు–శ్రీలక్ష్మి, శ్రీకాంత్‌రెడ్డి–సింధు దంపతులు యాగంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకకళ్యాణార్థం ఈ యాగం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్‌గుప్త, ప్రముఖ వైద్యాధికారి డాక్టర్ సికిలంమెట్ల రాంప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మొగుదాల రమేష్, సోమనాథ ట్రస్ట్ చైర్మన్ బడుగు నర్సింహ పలువురు ట్రస్టు సభ్యులు తదతరులు పాల్గొన్నారు.



చండీయాగంలో పాల్గొన్న భక్తులు

మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు

భువనగిరిటౌన్ : పట్టణంలోని పలు కాలనీల్లో నెలకొల్పిన దుర్గామాతల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో దర్శనమిచ్చారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ గణేష్ నగర్ వద్ద, గడి బజార్ ఏరియాలో విఘ్నేష్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతల వద్ద శుక్రవారం మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు పారునంది హరిబాబుశర్మ, నాగరాజు, ఎం.బ్రహ్మచారి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ, మహిళలు దబ్బెటి రాణి, బోయిని యాకలక్ష్మి, బుర్ర లక్ష్మి, కల్లెం అరుణ, సునీత, గణేష్ యూత్ అధ్యక్షుడు బైరు యాకస్వామి, నరేష్, శ్యామ్‌ప్రసాద్, మత్స్యగిరి, సాయి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఓల్డ్‌సిటీ దుర్గాకమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద శుక్రవారం శ్రీలక్ష్మీగణపతి మూలమంత్ర హోమాన్ని నిర్వహించారు. మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దుర్గాకమిటీ అధ్యక్షుడు అంకం సాయి. మిర్యాల భాస్కర్, వంగూరు భానుచందర్, కట్కూరి లింగస్వామి, చెరుకు వెంకటేశ్, శ్రీకాంత్, మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని పలు కాలనీల్లో నెలకొల్పిన దుర్గామాత శుక్రవారం మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు దుర్గామాత మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

చౌటుప్పల్ : శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులు దర్శనమిచ్చారు. శ్రీశివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో మహిళలు అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు మర్యాల, తిమ్మాపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో దుర్గామాత అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, కుషంగల సత్యనారయణ,జూపల్లి భరత్, కుక్కదువ్వ గణేష్, రాజేష్ పైలెట్, తంతపల్లి సత్తిరెడ్డి, పాపిరెడ్డి, పెంటారెడ్డి,ప్రవీణ్ గౌడ్, మోహన్ రావు, శివ యూత్ సభ్యులు కట్టా శ్రీకాంత్ గౌడ్, కృష్ణచారి, పండుగ రాజు, దామోదర్ గౌడ్, కేంసారం రవి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని పాతబస్టాండ్ శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో నెలకొల్పిన అమ్మవారి వద్ద శుక్రవారం వద్ద కలెక్టరేట్ పరిపాలన అధికారి చీకూరి జగన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీకూరి విజయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గౌడ్స్‌కాలనీలోని మండపం వద్ద హోమం నిర్వహించారు. కార్యక్రమంలో గోదాసు పృథ్వీరాజ్, సాల్వేరు లింగం, గొరిగె నర్సింహ, మిర్యాల మల్లేశం, పెద్దబోయిన మణి, గోదాసు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత శుక్రవారం మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చండీహోమం నిర్వహించారు. రహీంఖాన్‌పేటలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లెపహడ్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్–బీసు ధనలక్ష్మి దంపతులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు.


మోటకొండూర్ : మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద నెలకొల్పిన దుర్గామాతను శుక్రవారం మహిషాసురమర్దిని భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు రేగు నాగరాజు, భూమండ్ల శివకుమార్, రేగు శ్రీశైలం, రేగు బాలరాజు, ఆలేటి నాగరాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజలు

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద శుక్రవారం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొంపెల్లి అజయ్, రాజేష్, అత్తి అనిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



భూదాన్‌పోచంపల్లి : శ్రీలక్ష్మి గణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు



యాదగిరిగుట్ట : వైకుంఠద్వారం వద్ద నెలకొల్పిన అమ్మవారి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



మోత్కూరు : కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న భక్తులు



చౌటుప్పల్ : మార్కండేయస్వామి ఆలయంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు



ఆత్మకూరు(ఎం)లో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు



రామన్నపేట : అన్నదానం చేస్తున్న చీకూరి విజయ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



మోటకొండూర్: పూజలు చేస్తున్న భక్తులు



గుండాల : పాచిల్లలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు

ధాన్యం కొనేదెప్పుడో..?

- రామన్నపేట మండలంలో ముమ్మరంగా వరికోతలు
- ఇంకా ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం అమ్ముకుని నష్టపోతున్న రైతులు

రామన్నపేట : వానాకాలం సీజన్ వరికోతలు రామన్నపేట మండలంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. వర్షం పడితే కోయడానికి సిద్ధంగా ఉన్న వరిచేను నేలవాలే అవకాశం ఉండడంతో మండల వ్యాప్తంగా పదిహేను రోజుల క్రితమే వరికోతలను ప్రారంభించారు. దీంతో పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలు ధాన్యపు రాశులతో నిండిపోయాయి. అయినప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలు ధాన్యపు రాశులతో నిండిపోయాయి. రైతులు ధాన్యంను ఆరబెట్టె పనిలో నిమగ్నమయ్యారు. ఆరబెట్టిన ధాన్యంను కొనుగోళ్ల కోసం రైతులు నిరీక్షిస్తున్నారు.

ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు

మండలంలో నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటికే వరికోతలు పూర్తి చేసిన రైతులు ధాన్యం ఆరబోసి నిల్వ చేయలేక ప్రైవేటు వ్యాపారులకు ఆశ్రయించి మద్దతు ధరకంటే రూ 300ల తక్కువకు అమ్ముకుతున్నారు. దీంతో రైతులు ప్రభుత్వ మద్దతు ధర అందక నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టి త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తమకు మద్దతు ధర అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

30వేల ఎకరాల్లో వరిసాగు..

రామన్నపేట మండలంలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 30,105 ఎకరాల్లో వరిని సాగు చేశారని 7,25, 625 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. . మూసీ ఆధారిత కాలువలైన ఆసిఫ్‌నహర్, శాలిగౌరారం, ఏటికాల్వలకు ముందస్తుగానే నీటిని విడుదల చేయడంతో జూన్ ప్రారంభంలో చాలా మంది రైతులు వరినాట్లు వేశారు. సాగునీటి కాలువలు లేక పోవడంతో రామన్నపేట, సిరిపురం , జనంపల్లి, ఇస్కిళ్ల, ఉత్తటూరు తదితర గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోర్లు ఎండిపోయాయి. ఆయా గ్రామాల్లో గత వానాకాలంతో పోలిస్తే కొంత సాగు విస్తీర్ణం తగ్గింది.



రామన్నపేట : కక్కిరేణి కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం



సిరిపురం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు రాశులు

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



నాకున్న పొలంతోపాటు, మూడెకరాలు కౌలుకు తీసుకొని వరిసాగు చేశాను. ఇరవైరోజుల క్రితం వరికొసి వడ్లు మార్కెట్‌లో పోశాను. ఆరబెట్టడం జరిగింది. వర్షాల వల్ల ఆరబెట్టిన ధాన్యం తడిసే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలి.

– బుర్ర సైదులు, రైతు, కక్కిరేణి